స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన ప్రజలు, కార్యకర్తలు

మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్‌కు జ్ఞాపికను అందిస్తున్న నాయకులు

అమ్మమ్మ ఊరిలో కేటీఆర్

- రోజంతా బిజీబిజీ
- అమ్మమ్మ, తాత స్మారకార్థం సొంత డబ్బుతో నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనం ప్రారంభం
- బీసీఎం కంటి దవాఖాన సందర్శన
- వృద్ధులతో మాటామంతి



మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్‌ను సన్మానిస్తున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

అమ్మమ్మ ఊరు బోయినపల్లి మండలం కొడురుపాక గ్రామంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ బిజీబిజీగా గడిపారు. తన అమ్మమ్మ, తాతయ్య జోగినపల్లి లక్ష్మి-కేశవరావు జ్ఞాపకార్థం తన సొంత డబ్బుతో గ్రామంలో ఆధునిక హంగులతో నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనాన్ని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి ప్రారంభించి, తన చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. తన అమ్మమ్మ, తాతయ్యతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. అనంతరం గ్రామంలోని బీసీఎం కంటి దవాఖానను సందర్శించారు. రోగులతో కాసేపు మాట్లాడి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు.
– బోయినపల్లి, సెప్టెంబర్ 27

తరగతి గదిని పరిశీలించి మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్

మైసమ్మ యూత్ సభ్యుల ఔదార్యం

- పోతుగల్‌లో నిరుపేద వైద్య ఖర్చులకు రూ.10వేల సాయం

పోతుగల్‌లో బాధిత కుటుంబానికి నగదు అందజేస్తున్న మైసమ్మ యూత్ సభ్యులు

ముస్తాబాద్, సెప్టెంబర్ 26: అనారోగ్యంతో బాధపడుతున్న ఓ నిరుపేద వ్యక్తికి పోతుగల్‌కు చెందిన మైసమ్మ యూత్ సభ్యులు అండగా నిలిచారు. గ్రామానికి చెందిన కొండని కొండయ్యది నిరుపేద కుటుంబం. ఇతనికి భార్య, ఇద్దరు ఆడ పిల్లలు. రోజువారీ కూలీ పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. ఇప్పటికే పెద్ద కూతురు మానసిక రుగ్మతతో బాధపడుతుండగా, కొండయ్య సైతం ఇటీవల అనారోగ్యానికి గురయ్యాడు. దవాఖానకు వెళ్తే కడుపులో పెద్ద పేగుకు కణితి ఉందని, సర్జరీ ద్వారా తొలగించాలని, చికిత్సకు రూ.10 లక్షల నుంచి రూ.15 లక్షల ఖర్చవుతుందని వైద్యులు చెప్పడంతో దిక్కుతోచని స్థితిలోకి పడిపోయాడు. సమాచారం మేరకు పోతుగల్ గ్రామానికి చెందిన మైసమ్మ యూత్ సభ్యులు స్పందించి తమవంతు సాయంగా రూ.10వేలు కొండయ్య కుటుంబానికి అందించారు.

సమస్యలు పరిష్కరించండి

కోనరావుపేట, సెప్టెంబర్ 26: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను ప్రిన్సిపాల్ కేదారేశ్వర్, అధ్యాపక బృందం కోరింది. మండల కేంద్రానికి వచ్చిన ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసి, కళాశాలలోని పలు సమస్యలను విన్నవించారు. ప్రధానంగా మంచినీటి శుద్ధ జలకేంద్రం, ప్రయోగశాల బిల్లులు ఇప్పించాలని, డ్యూయల్ డెస్క్‌లు ఏర్పాటు చేయాలని, కళాశాల చుట్టూ ప్రహరీ నిర్మించాలని కోరుతూ వినతి పత్రం అందజేయగా, ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని, సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు చెప్పారు.

ఫోక్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్

వేములవాడ, సెప్టెంబర్ 26: వేములవాడ ఫోక్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. ఇందులో అధ్యక్షుడిగా మహమ్మద్ రఫీ, ఉపాధ్యక్షులుగా తాండ్రయాల తిరుపతి, దుర్గం మహేశ్, ప్రధాన కార్యదర్శిగా రంగు అనిల్ గౌడ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మహమ్మద్ రఫిక్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. అసోసియేషన్ అభివృద్ధికి, నిర్మాతల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు.

జీవో 25ను రద్దు చేయాలి

వేములవాడ రూరల్, సెప్టెంబర్ 26: జీవో 25ను రద్దు చేసి ప్రాథమిక పాఠశాలను రక్షించాలని డీటీఎఫ్ రాష్ట్ర అడిట్ కమిటీ కన్వీనర్ బూర సదానందం కోరారు. గురువారం వేములవాడ రూరల్, అర్బన్ మండలాల్లో డీటీఎఫ్ సభ్యత్వ నమోదును పరిశీలించి, మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 25ను తీసుకువచ్చి ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ మొదలు పెట్టిందన్నారు. వెంటనే సీఎం రేవంత్‌రెడ్డి జీవో 25న రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలన్నారు. 40 మంది కంటె ఎక్కువ పిల్లలు ఉన్న ప్రాథమిక పాఠశాలలో ఒక హెచ్ఎం, నలుగురు ఉపాధ్యాయులు ఉన్నప్పుడే, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందుతుందన్నారు. అనంతరం డీటీఎఫ్ సభ్యత్వ నమోదును ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు వంగ తిరుపతి, రాష్ట్ర కౌన్సిలర్ ఎం చక్రపాణి, దశరథం, దేశెట్టి మల్లేశం, శ్రీనివాస్, విష్ణు, ప్రసాద్, తిరుపతి పాల్గొన్నారు.

రుణమాఫీ చేయాలి

ముస్తాబాద్, సెప్టెంబర్ 26: కాంగ్రెస్ సర్కారు ఇచ్చిన మాట ప్రకారం రైతులందరికీ రుణమాఫీ చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు భోంపెల్లి సురేందర్ రావు, పార్టీ పట్టణ అధ్యక్షులు ఎద్దండి నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం మాట్లాడారు. ఎన్నికల ముందు చెప్పినట్టుగా ఎలాంటి షరతులు లేకుండా ఇవ్వాలని, రైతులను మోసం చేయడం సరికాదన్నారు. ఇక్కడ మండల యూత్ అధ్యక్షుడు శీలం స్వామి, మండల బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కళాశాలల్లో స్వచ్ఛతా హీ సేవ

వేములవాడ రూరల్, సెప్టెంబర్ 26: వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లి గురుకుల డిగ్రీ కళాశాల, అగ్రహారం డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా వలంటీర్లు కళాశాల ఆవరణలో కలుపు మొక్కలను తొలగించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రిన్సిపాళ్లు పీఎస్ఆర్‌శర్మ,శంకర్ ఉన్నారు.

మహాజన సమావేశం

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 26: మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘంలో పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మహాజన సమావేశం నిర్వహించారు. 25వ వార్షిక సంవత్సర ఎజెండా తోపాటు ఆదాయ, వ్యయ వివరాలపై చర్చించారు. ఇక్కడ సంఘం ఉపాధ్యక్షుడు జంగిటి సత్తయ్య, డైరెక్టర్లు, నేవూరి వెంకటనర్సింహారెడ్డి, కనకట్ల సుధాకర్, గొట్టె సరిత, కస్తూరి రామచంద్రారెడ్డి, ల్యాగల సతీశ్‌రెడ్డి, గండ్ర ప్రభాకర్‌రావు, గోగూరి ప్రభాకర్‌రెడ్డి ఉన్నారు.

దేవీ నవరాత్రోత్సవాలను వైభవంగా నిర్వహించాలి

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేమలవాడ టౌన్, సెప్టెంబర్ 26: వచ్చే నెల 2 నుంచి నిర్వహించే బతుకమ్మ, 3వ తేదీ నుంచి రాజన్న ఆలయంలో నిర్వహించే శరన్నవరాత్రోత్సవాలను వైభవంగా నిర్వహించాలని విప్ ఆది శ్రీనివాస్ సూచించారు. గురువారం రాజన్న ఆలయ అతిథిగృహంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ, శరన్నవరాత్రోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని ఈవో వినోద్‌రెడ్డిని ఆదేశించారు. సమావేశంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

వడ్డేపల్లి రచనలు ఆదర్శప్రాయం

తెలంగాణ చౌక్, సెప్టెంబర్ 26: సినీ, గేయ రచయిత వడ్డేపల్లి కృష్ణ అందించిన కవితా రచనలు తమ లాంటి కవులందరికీ ఆదర్శప్రాయమని జిల్లా సాహితీ సమితి అధ్యక్షుడు జనపాల శంకరయ్య కొనియాడారు. సిరిసిల్ల పట్టణంలోని చేనేత వస్త్ర వ్యాపార సంఘంలో సినీ, గేయ రచయిత వడ్డేపల్లి కృష్ణ సంతాప సభను జిల్లా సాహితీ సమితి ఆధ్వర్యంలో నిర్వహించి నివాళులర్పించారు. సినారే మానస పుత్రునిగా, డాక్టరేట్ సాధించి సిరిసిల్ల ఖ్యాతిని తెలంగాణ ప్రజలకు తెలియజేశారని కొనియాడారు. వారు అందించిన కవితా రచనలను గుర్తుచేసి ఆలపించారు. ఇక్కడ దామోదరం, వంశీ, ప్రభాకర్, దేవదాస్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు స్పోర్ట్స్ షూ అందజేత

వేములవాడ రూరల్, సెప్టెంబర్ 26: వేములవాడ అర్బన్ గేమ్స్‌లో ప్రతిభ చూపిన తిప్పాపూర్ మైనార్టీ గురుకుల స్కూల్ విద్యార్థులకు డాక్టర్ రవిమోహన్‌రావు ఆధ్వర్యంలో రన్నర్స్‌క్లబ్ చీర్లవంచ తరపున స్పోర్ట్ షూలను ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, టౌన్ ఎస్ఐ రమేశ్, ట్రాఫిక్ ఎస్ఐ రాజు, ఉపాధ్యాయులు శంకర్‌బాబు, రాజు, రమేశ్, రవి, దేవయ్య, బార్గవి, రెహానా, సుల్తాన్, ఇల్లేష్, ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఐలమ్మకు ఘన నివాళి

- ఊరూరా జయంతి వేడుకలు
- కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ
- ఆయాచోట్ల పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

వేములవాడ: తెలంగాణ చౌక్‌లో ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

పోరాటయోధురాలు, చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఊరూరా నాయకులు, ప్రజాప్రతినిధులు ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. వేములవాడ, కోనరావుపేటలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టరేట్‌లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ భీమ్యానాయక్, గంభీరావుపేటలో కేడీసీసీబీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, ఎల్లారెడ్డిపేటలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, ఆయాచోట్ల ఇతర ప్రముఖులు పాల్గొని ఆమె సేవలను కొనియాడారు.

వేములవాడ, సెప్టెంబర్26: వేములవాడ తెలంగాణ చౌక్‌లో జరిగిన ఐలమ్మ జయంతి వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి పాల్గొని, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారితోపాటు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేశ్, రూరల్ మండల సెస్ డైరెక్టర్ దేవరాజు, కౌన్సిలర్‌లు నిమ్మశేట్టి విజయ్, సిరిగిరి రామ్‌చందర్, నరాల శేఖర్, గోలి మహేశ్, ఇప్పపూల అజయ్, సీపీఎం జిల్లా నాయకులు ఎల్లారెడ్డి, గుర్రం ఆశోక్, నాయకులు ప్రసాద్ రావు, వెంగళ శ్రీకాంత్ గౌడ్ నివాళులర్పించారు.

కోనరావుపేట, సెప్టెంబర్ 26: కోనరావుపేట మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో జరిగిన చాకలి ఐలమ్మ జయంతి వేడుకలకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళుర్పించారు. కోనరావుపేట మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఇక్కడ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు పాషా, తహసీల్దార్ విజయప్రకాశ్‌రావు, నేతలు తాళ్లపల్లి ప్రభాకర్ పాల్గొన్నారు. మామిడిపల్లి, కనగర్తి, వట్టిమల్ల, సుద్దాల గ్రామాల్లో ఐలమ్మ జయంతి వేడుకలను నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో రజక సంఘం అధ్యక్షుడు లోకుర్తి లింబయ్య, నేతలు పాముగారి రమేశ్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి, సీపీఎం జిల్లా నాయకులు ఎర్రవెల్లి నాగరాజు, మున్నూరుకాపు సంఘం మండలాధ్యక్షుడు బాలరాజు పాల్గొన్నారు.

గంభీరావుపేట, సెప్టెంబర్ 26: మండల కేంద్రంలో ఐలమ్మ జయంతి వేడుకల్లో కేడీసీసీబీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు పాల్గొన్నారు. ఐలమ్మ విగ్రహానికి పూల వేసి నివాళులర్పించారు. ఇక్కడ సెస్‌డైరెక్టర్ జీ నారాయణ రావు, ఆయా పార్టీల మండలాధ్యక్షులు వెంకటస్వామిగౌడ్, హమీద్, అశోక్, మాజీ జడ్పీటీసీ మల్లుగారి నర్సాగౌడ్, రజక సంఘ మండలాధ్యక్షుడు మహేందర్, మాజీ ఎంపీటీసీ కోటయ్యగారి రాజేందర్‌రెడ్డి, నేతలు వెంకటి యాదవ్, రాజుపంతులు, రాజు, స్వామి, నాగరాజుగౌడ్, వహీద్, లింగంయాదవ్ ఉన్నారు.

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 26: మండల కేంద్రంతో పాటు వెంకటాపూర్‌లో జరిగిన ఐలమ్మ జయంతి వేడుకల్లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య పాల్గొని నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాట నర్సయ్య, ఏఎంసీ చైర్మన్ సాబెరా బేగం, పీఏసీఎస్ అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి, నాయకులు నర్సయ్య, బాలమల్లు, కిష్టయ్య, లక్ష్మారెడ్డి ఉన్నారు.

సిరిసిల్ల రూరల్, సెప్టెంబర్ 26: సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని సర్దాపూర్‌లోని 17వ పోలీస్ బెటాలియన్‌లో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను అసిస్టెంట్ కమాండెంట్ సాంబశివరావు, రాందాస్, అడ్మినిస్ట్రేటివ్, ప్రమీల ఘనంగా నిర్వహించారు. అలాగే తంగళ్లపల్లి మండల కేంద్రం, బస్వాపూర్‌లో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఏఎంసీ వైస్ చైర్మన్ నేరేల్ల నర్సింగం గౌడ్, పెద్దూరి తిరుపతి, జాలగం ప్రవీణ్, మచ్చశ్రీనివాస్, మోర లక్ష్మీరాజం, బైరినేని రాము, ఎండీ హమీద్, ఎండీ సాహేదబేగం, అంకారపు మహేశ్, సుద్దాల శ్రీనివాస్‌గౌడ్, సత్తు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బూరుగుపల్లి మల్లేశం, రాజు, రజక సంఘ నేతలు ఉన్నారు.

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 26: మండల కేంద్రంతోపాటు పలు గ్రామాలలో ఐలమ్మ జయంతి వేడుకలను రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తెలంగాణ శ్రీను, లింగంపల్లి రవీందర్, అంతగిరి వినయ్, పైడి రాజు, శ్రీనివాస్, రమేశ్ ఘనంగా నిర్వహించారు.

ముస్తాబాద్, సెప్టెంబర్ 26: మండలవ్యాప్తంగా ఐలమ్మ జయంతి వేడుకలను రజక సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయాచోట్ల రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అక్కరాజు శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, నాయకులు చాకలి రమేశ్, కొమ్ము బాలయ్య, మేర్గు అంజాగౌడ్, పెద్దిగారి శ్రీనివాస్, మట్ట వేంకటేశ్వర్‌రెడ్డి, కాం పెల్లి శ్రీనివాస్, ఓరుగంటి తిరుపతి, దేవిరెడ్డి, సంజీవ్, తలారి నర్సింలు, సుంచు మల్లయ్య, తోట ధర్మేందర్, రజక సంఘం మండలాధ్యక్షుడు పూల్లూరి శ్రీనివాస్, మిర్‌దొడ్డి దేవయ్య, మాచార్ల బాలయ్య,అక్కరాజు పర్శరాములు, సుద్దాల దేవయ్య, మనోహర్ పాల్గొన్నారు.

వేములవాడ రూరల్, సెప్టెంబర్ 26: వేములవాడ మండల పరిషత్, వేములవాడ రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో ఎంపీడీవోలు మల్లోత్తా, శ్రీనివాస్ పాల్గొన్నారు. రుద్రవరం, చీర్లవంచ, మల్లారం, శాత్రాజుపల్లిలో రజక సంఘం ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో జిల్లా కార్యదర్శి దేవయ్య, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పిల్లి కనుకయ్య, రాందొడ్డి, కనుకయ్య, స్వామి, రాజేశం, కిరణ్ పాల్గొన్నారు.

రుద్రంగి/చందుర్తి, సెప్టెంబర్ 26: రుద్రంగిలో ఐలమ్మ జయంతి వేడుకలను రజక సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు లింగంపెల్లి శంకర్, లింగంపెల్లి గంగాధర్, లంకదాసారి శ్రీనివాస్, గంగారాజం, నరేష్, జయంత్ పాల్గొన్నారు. చందుర్తి మండల కేంద్రంలో జరిగిన వేడుకల్లో సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్,నాయకులు గొట్టే ప్రభాకర్,బత్తుల కమలాకర్, సుద్దాల నర్సయ్య, కొడగంటి గంగాధర్ ఉన్నారు.

కలెక్టరేట్/తెలంగాణచౌక్, సెప్టెంబర్ 26: కలెక్టరేట్‌లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పాల్గొని, ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి, నివాళులర్పించారు. అదనపు కలెక్టర్ భీమ్యానాయక్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రాజమనోహర్ పాల్గొన్నారు.

తెలంగాణచౌక్, సెప్టెంబర్ 26: జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో అదనపు ఎస్పీ చంద్రయ్య పాల్గొని ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళర్పించారు. ఆర్ఐలు మధుకర్, రమేశ్ ఉన్నారు.

గంభీరావుపేట: ఐలమ్మ విగ్రహానికి పూల మాల వేస్తున్న కేడీసీసీబీ చైర్మన్ కొండూరి



ఎల్లారెడ్డిపేట: నివాళులర్పించి, నినదిస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య

కలెక్టరేట్‌లో ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

దళితుల సమస్యలు పరిష్కరించాలి

- దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు దుండ్రపల్లి రవీందర్
- అదనపు కలెక్టర్ భీమ్యానాయక్‌కు వినతి

కలెక్టరేట్, సెప్టెంబర్ 26: ఏండ్లుగా పేరుకుపోయిన దళితుల సమస్యలు వెంటనే పరిష్కరించాని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు దుండ్రపల్లి రవీందర్ గురువారం అదనపు కలెక్టర్ భీమ్యానాయక్‌కు విజ్ఞప్తి చేశారు. కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో ఆయన్ను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం రవీందర్ మాట్లాడారు. దేశవ్యాప్తంగా ఎస్సీ సబ్ ప్లాన్ అమలుతోపాటు రాష్ట్ర ప్రభుత్వం జనాభా ఆధారంగా బడ్జెట్‌ను కేటాయించాలని కోరారు. ప్రైవేటు రంగాల్లో దళితులకు రిజర్వేషన్ అమలు చేయాలని, ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరణను నిలిపివేయాలని, ఎస్సీ ఇండస్ట్రీ సబ్సిడీ నిధులు విడుదల చేయాలని, ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారులకు సబ్సిడీ నిధులను విడుదల చేయాలని, నూతనంగా ఎస్సీ కార్పొరేషన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని కోరారు. రాజ్యాంగం ప్రకారం దళితులకు సామాజిక, ఆర్థిక, రాజకీయ హక్కులు కల్పించాలని కోరారు. విద్యా హక్కు, భూమి హక్కు, ఉపాధి అవకాశాలు కల్పించాలని, సాధారణ జనాభా గణనతోపాటు సామాజిక, ఆర్థిక కులగణన నిర్వహించాలని కోరారు. ఇక్కడ కార్యదర్శి మంద సుదర్శన్, జిల్లా సహాయ కార్యదర్శి సాదాయ కపిల్, జిల్లా కమిటీ సభ్యులు శ్యామల మల్లన్న, పడిగె శ్రావణి ఉన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ కల్లూరి చందన D/o కల్లూరి కైలాసం, W/o సుధాకర్ రెడ్డి H.No. 12-7-94, శివనగర్, సిరిసిల్ల గారు, బైకని మహిపాల్ S/o. బాలయ్య, రంగారావుపల్లి, గంగాధర మండలం గారి వద్ద సర్వే నం. 1538/C, శాంతినగర్ సిరిసిల్ల లోనిది నా క్లయింట్ రిజిష్టర్ దస్తావేజు సేల్ డీడ్ నం. 6508/2022 ద్వారా కొనుగోలు చేశారు. మరియు ఓబుల్‌రెడ్డి శిరిష W/o. నిరంజన్‌రెడ్డి, గాంధీనగర్, సిరిసిల్ల గారి నుండి సర్వే నం. 1538/C, రిజిష్టర్ డాక్యుమెంట్ 8840/2021 ద్వారా కొన్నారు. పై రెండు దస్తావేజులు ఒరిజినల్ రిజిష్టర్ లింక్ డాక్యుమెంట్స్ 7866/2020, 4613/2020, 7867/2020, 12460/2019, 12461/2019 గలవి. నా క్లయింట్ చందన తేదీ: 10-8-24 రోజున జిరాక్స్ కొరకు సిరిసిల్ల కొత్తబస్టాండ్ నుండి పాతబస్టాండ్ వరకు ఆటోలో వెళ్తుండగా పోయినవి. తిరిగి ఎక్కడ వెతికిన దొరకలేదు. దీనిపై పోలీస్‌స్టేషన్‌లో దరఖాస్తు ఇవ్వడం జరిగింది. ఇట్టి లింక్ డాక్యుమెంట్స్ ఎవ్వరికైన దొరికినచో పైన తెలిపిన నా క్లయింట్ అడ్రస్‌కు గాని, క్రింద తెలిపిన నాకు గాని అప్పగించగలరు మరియు ఇట్టి దస్తావేజులపై ఎవ్వరికైన అభ్యంతరాలు ఉన్న యెడల 3 రోజుల లోపు తెలియజేయగలరు. తదుపరి వచ్చిన అభ్యంతరాలు చెల్లనేరవు.

ఇట్లు: సం/- **V.M. Naresh,** Advocate
H.No. 12-11-36, Pragathinagar Sircilla. Cell: 9949009587.

డిగ్రీ కాలేజీలో ప్రవేశాల దరఖాస్తులకు నేడే ఆఖరు

సిరిసిల్ల రూరల్, సెప్టెంబర్ 26: తంగళ్లపల్లిలోని తెలంగాణ గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కాలేజీలో 2024-25 విద్యా సంవత్సరానికి డిగ్రీలో ప్రవేశాల దరఖాస్తులకు గడువు శుక్రవారం ఆఖరు అని ప్రిన్సిపాల్ రహెనా ఇఫ్పాత్ తెలిపారు. బీఏ, బీకాం, ఎమ్ బీజెడ్‌సీ, ఎంపీసీఎస్, కోర్సులు అందుబాటులో ఉన్నాయని, 27న సాయంత్రం 5 గంటలలోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

రైతు నేస్తాలు.. సింగిల్ విండోలు

సిరిసిల్ల రూరల్, సెప్టెంబర్ 26: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు రైతు నేస్తాలు అని, సేవలను సద్వినియోగం చేసుకోవాలని నేరేళ్ల సింగిల్ విండో చైర్మన్ కోడూరి భాస్కర్‌గౌడ్ సూచించారు. గురువారం తంగళ్లపల్లి మండలం జిల్లెల్ల ఎక్స్‌రోడ్‌లోనే సింగిల్‌విండో కార్యాలయ ఆవరణలో జరిగిన మహాజన సభలో ఆయన మాట్లాడారు. అనంతరం ఎజెండాలోని అంశాలు, పలు తీర్మానాలను ఆమోదించారు. ఈ సందర్భంగా ఏఎంసీ డైరెక్టర్‌గా నియామకమైన శ్రీనివాసరెడ్డిని సన్మానించారు. ఇక్కడ వైస్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్లు తాండ్ర రవీందర్ రావు, రాజయ్య, రాజిరెడ్డి, అనిల్‌రెడ్డి, గణేశ్‌గౌడ్, బాలరాజప్ప, నారాయణ, సీఈవో అజయ్, అంజనేయులు, రాజయ్య, వెంకటేశ్ ఉన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

గంభీరావుపేట, సెప్టెంబర్ 26: విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని మండల విద్యాధికారి సంటి గంగారాం సూచించారు. దమ్మన్నపేట పాఠశాలను గురువారం సందర్శించారు. విద్యార్థుల సంఖ్య, హాజరు శాతం, మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.

సామాజిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 26: మండలకేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ప్రభుత్వ హాస్పిటల్స్ పర్యవేక్షకులు పెంచలయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులకు అందుతున్న సర్వీసులు, ల్యాబ్‌లో నిర్వహించే పరీక్షలపై వివరాలు సేకరించారు. సిబ్బంది హాజరు రిజిస్టర్, బయోమెట్రిక్ అటెండెన్స్‌ను వెరిఫై చేశారు. జనరేటర్ సౌకర్యంపై అడిగి షెడ్డు మరమ్మతు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. సీహెచ్‌సీ నలుమూలల సీసీ కెమెరాలను బిగించాలని సిబ్బందికి సూచించారు. కాగా, దవాఖానకు ఒక పీడియాట్రిషియన్‌ను కేటాయించాలని సిబ్బంది కోరారు. సూపరింటెండెంట్ బాబు, సిబ్బంది ఉన్నారు.

పాఠశాలల్లో సందర్శన

కోనరావుపేట, సెప్టెంబర్ 26: శివంగాళపల్లి, ఏగ్లాస్‌పూర్, కొండాపూర్, వెంకట్రావుపేట గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలను మండల విద్యాధికారి మురళీ నాయక్ సందర్శించారు. ఉపాధ్యాయుల పనితీరును పరిశీలించి, విద్యార్థులతో ముచ్చటించారు. ఎంఈవోగా పదోన్నతి పొందిన మురళీ నాయక్‌ను టీచర్లు సన్మానించారు. ఇక్కడ హెచ్ఎం రమేశ్, శ్రీధర్‌స్వామి, రమ్మశ్రీ, లక్ష్మీప్రసాద్ ఉన్నారు.

ఎంఈవోల బాధ్యతల స్వీకరణ

ఎల్లారెడ్డిపేట/వేములవాడరూరల్, సెప్టెంబర్ 26: ఎల్లారెడ్డిపేట, వేములవాడరూరల్ మండలాల విద్యాధికారులు గురువారం బాధ్